# బొమ్మన్న

అతని పేరు తెలిసిన వాళ్ళు, తెలియని వాళ్ళు అందరూ అతన్ని "బొమ్మన్న" అనే పిలుస్తారు. పేరు తెలియని వాళ్ళు అలా పిలవడంలో ఆశ్చర్యమేమీ లేదు. కానీ, అతని పేరు తెలిసినవాళ్ళు కూడా ఆ విధంగా పిలిస్తే ఆశ్చర్యం కలగదా? కలగనీయండి. ఆశ్చర్యమే కాదు, ఎటువంటి వికారాలు కలిగినా కూడా, దానికి ఖర్చు ఏంలేదు కదా!

ఏదేమయినప్పటికీ, బొమ్మన్న విషయంలో అటువంటి ఆశ్చర్యమేమీ కలగాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, "ఓయ్, దోసకాయ్!" "ఓయ్, దోసకాయ్!" అనే పిలుపులు కాయగూరలు అమ్మేవాళ్ళు ఎప్పుడూ వింటూ ఉంటారు కానీ, అలాంటి పిలుపులకి అభ్యంతరం చెప్పరన్నది మనందరికీ తెలిసిన నిత్యసత్యం. అందుకే, మట్టితో కానీ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో కానీ, రకరకాల బొమ్మలు తయారుచేసి అమ్మేబొమ్మన్నని, తెలుసో తెలియకో "బొమ్మన్నా!" అనిపిలిస్తే, అతను దానికి సంతోషంగా ప్రతిస్పందిస్తుంటాడు.

అతను తయారుచేసే బొమ్మలకి ఒక ప్రత్యేకత ఉండేది. రాముడు, కృష్ణుడు, రాధ, రాధాకృష్ణులు, శంకరుడు, శివ పార్వతులు, వీనస్, అజంతా సుందరి, శకుంతల, దమయంతి వీళ్ళవి మాత్రమేకాదు సాక్షాత్తూ ఏడుకొండల వాడి విగ్రహాలు కూడా, అతను అతి సుందరంగా మలచేవాడు పౌరాణిక విగ్రహాలే కాకుండా, గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధి, ఎన్టీరామారావు, అన్నాతురై, ఎమ్.జి.ఆర్. వీళ్ళ విగ్రహాలు కూడా చేసేవాడు. పార్టీ ఆఫీసు దగ్గరా హైదరాబాదులో మహానాడు జరిగితే, అక్కడ కూడా ఎన్.టి.ఆర్ బొమ్మలు చెల్లుబడి అయ్యేవి. కానీ తమిళుల నాయకారాధనా భావం, అతనికి ఆశ్చర్యం కలిగించేది. తమిళులు ఎవరయినా సరే, అన్నాతురై. ఎం.జి.ఆర్. బొమ్మలు కొనుక్కుంటారు. కానీ ధరల విషయంలో మాత్రం వాళ్ళు భలే బేరమాడతారు. జయలలిత బొమ్మలు కూడా అతను తయారు చేసి చూశాడు. తమిళులెవరూ కూడా ఆ విగ్రహాన్ని కొనడానికి సిద్ధపడలేదు. కానీ స్త్రీ జాతిని గౌరవించే కొంతమంది తెలుగువాళ్ళు మంచి ధరపెట్టి వాటిని కొనుక్కున్నారట. స్టాలిన్, లెనిన్ లాంటి నేతల విగ్రహాలు కూడా ఇంతకు ముందు అమ్ముడుపోయేవి కానీ, రష్యాలో కమ్యూనిస్టు ప్రభుత్వం పడిపోయిన తరువాత, వాటి అమ్మకాలు కూడా చాలా తగ్గిపోయాయి.

బొమ్మన్న విగ్రహాలు తయారుచేసి వాటిని అమ్మి డబ్బు సంపాదించడంలోనే సర్వశక్తులూ ధారపోసి ఉంటే, దారిద్ర్యమనే పిశాచి, అతని కుటుంబపు దరిదాపుల్లోకి రావడానికే

భయపడేది. కానీ దాదాపు ప్రతీసంవత్సరం ప్రాణమున్న బొమ్మల్ని సృష్టించడంలో విముఖత చూపించకుండా ఉండటం వల్ల, వివాహమైన ఏడుసంవత్సరాల్లోనే పావడా కట్టే ముగ్గురు పిల్లలు, నిక్కరు ధరించే ఇద్దరు పిల్లలూ అతనికి మన్మథ ప్రసాదంగా లేదా రతీవరంగా లభించారు. బొమ్మలు తయారుచేయడంలో ఖర్చు ఎక్కువగా ఉంటుంది. వాటిమీద ఆదాయం రావాలంటే అవి కాస్త ఎక్కువ రేటులోనే అమ్ముడుపోవాలి. ఎంత పెద్ద ఎత్తున అమ్మకాలు జరిగినా, ఎంత ఆదాయం వచ్చినా, సప్తస్వరాలన్నీ ఏకధాటిగా వెలువడి, అతని సప్తనాడులని బలహీనపరిచే సామర్థ్యం గల సప్తవక్రాలు ఆ ఇంట్లో ఉన్నాయికదా! ఏమిటీ? లెక్కల్లో ఏదయినా తేడా వచ్చిందా? లేదు. లేదు. లెక్కల్లో పొరపాటేమీ లేదు. అయితే అతని స్వంత స్వరం కూడా అతన్ని బలహీనపరుస్తుందా? కాదు.. అయిదుగురు పిల్లలూ, వాళ్ళ తల్లి.., ఆ తల్లి భర్తగారు చనిపోయిన తండ్రిగారి సతీమణి, ఆయింట్లో అటూ ఇటూ తిరిగే స్థలానికి కూడా క్షామం కలిగిస్తున్నారని చెప్తే, అసలు సమస్య మీకు అర్థమైందనుకుంటా! ఆ విధంగా అష్టసభ్యులు హృదయాలు ఆవేదన పడుతున్న ఆ కుటుంబ వాతావరణానికి అనుగ్రహాలు ప్రసాదించడానికి ముందుకు వచ్చేవాళ్ళు ఎవరయినా ఉంటే వాళ్ళు నష్టలక్ష్మి, కష్టలక్ష్మి మాత్రమే, బొమ్మన్నకు ఒక రోజు ఎనభై రూపాయలు లాభంవచ్చిందే అనుకోండి. ఆ కుటుంబసభ్యులు ప్రతీఒక్కరూ ఒక్కొక్క పదిరూపాయలనోటుని చుట్టిసిగరెట్టులా కాల్చేయడమే సులువైన వినియోగరీతి. లేకపోతే, ఒకమనిషికి ఒకరోజు అయ్యే తిండిఖర్చుకి పది రూపాయలుసరిపోతాయా! ముప్పై సంవత్సరాలు ముందైతే రెండ్రూపాయలకు కిలోబియ్యం వచ్చేవి. తాజ్‌మహల్ హోటల్‌నుంచి రెండు క్యారేజీల నిండా భోజనం తెప్పించుకుంటే, ఇటువంటి కుటుంబానికి రోజు మొత్తానికి సరిపోయేది. ఈ రోజుల్లో పూరెస్ట్ ఆఫ్‌ది పూర్‌కి కూడా రెడ్రూపాయలకి బియ్యం దొరకటం లేదు. ఇక, ఇతర వస్తువుల ధరల గురించి మాట్లాడకుండా ఉండటమే మంచిది. స్కూలుకు వెళ్ళేపిల్లలుంటే, వాళ్ళకి యూనిఫామ్‌లు, బూట్లు, పుస్తకాలు కావాలి. ఆ పుస్తకాలు పెట్టుకోవడానికి ఒక బ్యాగు కూడా కావాలి. నడిచే వెళ్ళేటంత దూరంలో స్కూలుంటే ఫరవాలేదు. కానీ, దూరంగా ఉంటే వాళ్ళని స్కూలుకు పంపించే ప్రసక్తే లేదు. వీటి గురించి ఆలోచించి తల బద్దలుకొట్టుకున్నప్పుడు బొమ్మన్న అనుకునేవాడు, "ఒకే బిడ్డ ఉంటే ఎంత బాగుండేది? అసలుపిల్లలే లేకుంటే ఎంతబాగుండేది? అని" కానీ: తన పిల్లల్ని ప్రాణాధికంగా ప్రేమించే ఆ తండ్రికి, స్వయంభువు కాని ఆ పిల్లల్ని ఎప్పుడూ కూడా ఈ విషయంలో తప్పు పట్టాలనిపించలేదు. కానీ, తనొక మద్దెలలా ఇరువైపులా వేధింపబడుతున్నాననే బాధ అతనికి ఉండేది. తన పిల్లలకోసం కావలసినంత ఖర్చుపెట్టి, ఆ తరాన్ని పెంచి పెద్దచేస్తే, వృద్ధాప్యంలో వాళ్ళు తమకి అండగా నిలబడతారని, అతనికి నమ్మకముండేది. కానీ, డెబ్బై అయిదేళ్ళ తర్వాత కూడా, గవాస్కర్‌లా కానీ, టెండూల్కర్‌లా

కానీ, సెంచరీ కొట్టాలనే దృఢనిశ్చయంతో ఆయుర్వర్ధకమైన మందులు, మంత్రాలతో కాలం గడుపుతున్న, పాతతరానికి చెందిన తన ముసలితల్లికి పరలోకం నుంచి "ఇ-మెయిల్" ఆహ్వానం ఎందుకు రావటం లేదని. దారిద్ర్య దుఃఖంతో ఊపిరాడని కొన్ని క్షణాల్లో బొమ్మన్న ఆలోచించకుండా ఉండలేకపోయేవాడు. భార్యాపిల్లల సహాయంతో అతను ఎన్ని బొమ్మలనయినా తయారుచేసేవాడు కానీ, అవి అమ్ముడుపోవాలి కదా! హుస్సేన్ సాగర్‌లో, గణేశుల్ని డైవ్ చేయించే సమయానికి, మూడు నాలుగు నెలల ముందు బొమ్మన్న ఇక్కడా, అక్కడా వడ్డీకి డబ్బులు తెచ్చి వాటితో వినాయక విగ్రహాలు తయారుచేసి మహాయజ్ఞంలో నిమగ్నుడై ఉండేవాడు. పెద్దపెద్ద విగ్రహాలు తయారుచేస్తే వేలాది రూపాయలు లాభం వస్తుంది, కానీ దాని పెట్టుబడికి కావలసిన ఆర్థిక స్తోమత అతనికి లేకపోవడం వలన, బగా అమ్ముడుపోయే చిన్న చిన్న విగ్రహాలే తయారుచేసేవాడు. అతని బొమ్మల్లోని అందాన్ని చూసి, కొంతమంది అడ్వాన్స్‌ఇచ్చి మరీ పెద్దపెద్దబొమ్మలు తయారు చేయించుకునేవాళ్ళు. ఆవిధంగా కొంతవరకూ ధనమార్జించగలిగాడు కానీ, తన కుటుంబ ఆర్థికస్థితి ఒక చిల్లున్న కుండలా ఉండటం అతని కెంతో బాధకలిగించేది. ఏదేమయినప్పటికి, తన యింట్లో పొయ్యిలో పిల్లితొంగోకుండా, ఏదో విధంగా రోజులు వెళ్ళబుచ్చుతోందనే సంతృప్తి ఆ బొమ్మ బ్రహ్మయ్యకి జీవితంలో ముందుకు వెళ్ళడానికి కావలసిన ప్రేరణ కలిగిస్తూ వచ్చింది.

దసరా రోజుల్లో దేవతా విగ్రహాలు పెద్దఎత్తులో అమ్మడుపోతాయి. చిన్నాపెద్దా విగ్రహాలు అక్కడ వరుసగా పేర్చాడు. ఆ రోజు అమ్మకాలు బాగానే జరిగాయి. కానీ, కొనడానికి వచ్చినవారిలో ఒకరికి, తలపైకెత్తి నిలబడున్న ఎమ్.సి.హెచ్ వారిడోనాల్డ్ డక్ కావాలని ఉండేది.

మరుసటిరోజు బొమ్మన్న తన బొమ్మలని అదే స్థానంలో కొలువు పెట్టించాడు. అతడు డోనాల్డ్‌డక్ దగ్గరే కూర్చున్నాడు. ఆ డస్ట్‌బిన్ నేలలో ఎలా బిగించారో పరీక్షించి, ఒక స్క్రూడ్రైవర్ సహాయంతో దాన్ని మెల్లగా బయటకు తీసి ఉంచాడు. బొమ్మల్ని చూడటానికి చాలామంది వస్తున్నారు. వాళ్ళలో తొంభైశాతం మంది ఆ బొమ్మల్నిచూసి, ఆనందించడం, ధరల గురించి అడగడం, తర్వాత ఉత్తచేతులూపుకుంటూ అక్కడి నుంచి వెళ్ళిపోవడం, అంతే! కానీ, తతిమ్మాపదిశాతం మంది లాగిపీకి బేరమాడి కొనేవాళ్ళు.

కుష్ఠురోగిలాంటి ఒక పాత అంబాసిడర్ కారు పెద్దబ్రేకింగ్ శబ్దంతో బొమ్మన్న ముందుకు వచ్చి ఆగింది. "డగడగ" "అనేకారు అవిరామకీర్తన విని, దానిలో డీజిల్ ఇంజన్ అమర్చి ఉంటారని అనుకున్న బొమ్మన్న ఆ కారు వెనుకవైపు చూసి, ఓ! ఇలాంటి కార్లనుంచే కదా కారుమేఘం తయారవుతుందని ఆలోచించి, చిన్నగా నవ్వుకున్నాడు. అర్వాచి దిగి, బొమ్మల్ని

అదే పనిగా పరీక్షించడం మొదలు పెట్టింది. తల్లి ముఖంలాంటి పిల్లముఖమున్న ఒక పన్నెండేళ్ళ పాప, ఇంకొకపదేళ్ళ పాప, కిళ్ళీనోటిని అనుసరించారు. మిలమిలా మెరుస్తున్న నైలెక్స్ వస్త్రాలు ధరించిన ఆ పిల్లల్ని చూస్తే వాళ్ళకు ఎక్కువ చదువుకానీ, తెలివితేటలుకానీ ఉన్నట్లు అనిపించడంలేదు.

“మమ్మీ! మమ్మీ! మనం ఈ బాతుబొమ్మనే కొనుక్కుందాం!” అని పన్నెండేళ్ళ పాప అడిగింది. నవనాగరికతతో తాళింపు మాత్రం చేసుకున్న ఆ మమ్మీ కూడా దానికి సరేనంది. ఇంజను ఆపకుండా కార్లోనే కూర్చున్న డ్రైవర్ కమ్ హజ్బెండ్‌ని బయటకు లాగి ఆమె ఈ విషయం గురించి చెప్పింది.

“వద్దు....వద్దు..... దాని ధర చాలా ఎక్కువే ఉంటుంది.” అంటూ తన స్వంత భార్యపై, స్వంత పిల్లలపైనా వీటో ప్రయోగించాడు. తన సమక్షంలో ఒక కుటుంబ కలహం మొదలు కాకూడదని.

“సార్! దీని ధర కొంచెం ఎక్కువగానే ఉంది. కానీ పిల్లల మనస్సుని నొప్పించవద్దు. ఇదే వయసున్న ముగ్గురు పిల్లలు నాకున్నారు. దీనిని తయారుచేయడానికి నాకు ఐదువందల రూపాయలు ఖర్చు అయ్యాయి. కానీ, ఈ పిల్లల ముఖం చూసి, మూడొందల రూపాయలకే ఇచ్చేస్తాను, తీసుకోండి. “రెండొందల యాభైకి ఇస్తావా?” అన్న ఒకే ఒక ప్రశ్నకి అ.భ.సా. కటువుగా అడిగాడు. (ఇది భర్తాకమ్ సారథికి సంగ్రహనామం. హజ్బెండ్ కమ్ డ్రైవర్ అనే ఇంగ్లీషు పదానికి సమానార్థంలో మన భాషలో కూడా ఉండాలి కదా; ఒక చిన్న పేరు.)

“నాకు ఇది ఒక పెద్ద నష్టం..సార్! ఆడిక్కీని కాస్త తెరవండి. “అంటూ బొమ్మన్నే స్వయంగా డిక్కీ తెరిచి, డోనాల్డ్ డక్‌ని భద్రంగా లోపల పెట్టేసి, డిక్కీ మూసేశాడు. “అంటున్న విధంగా గర్వంగా ఆవాహనస్వామి ఆమె చూసి పెదవులు వక్రంగా చేస్తున్నప్పుడు నవ్వులాటలన్నీ కార్లో ఎక్కిన తరువాత చూసుకోవచ్చని అనుకొని, ఆమె నోటిలో ఉన్న ఎఱ్ఱటి ద్రవపదార్థాన్ని మూడున్నరసార్లు రోడ్డు ముఖమ్మీద సిలోన్ లాంటి రెండు మూడు మ్యాపులు చిత్రించింది.

తనకు ఇంగ్లీషు చదవడం వచ్చని నిరూపించడానికి, ఆ స్త్రీ నాథుడు బొమ్మన్నని,

“ఆ బొమ్మ మీద ఎమ్.సి.హెచ్ అని రాసి ఉంది కదా! అంటే ఏమిటి?” అని అడిగాడు.

“అది మరేం కాదండి. “మేడ్ ఇన్‌చిక్కడపల్లి” అంతే! అని అనుకోకుండా వచ్చిన సవాలుకు బొమ్మన్న క్షణంలో జవాబిచ్చాడు.

“చిక్కడపల్లి అనే పదానికి “హెచ్” బదులు “పి” అని కదా రావాలి అని ఇంకో సవాలు వచ్చేసరికి.

“సార్! నాపేరు బొమ్మన్న చాలా కాలం క్రితమే బతుకు తెరువు కోసం మేము ఈ నగరానికి వచ్చాము. ఇంట్లో మేము కన్నడం లోనే మాట్లాడుకుంటాము. కర్ణాటకలో పల్లి అనడానికి హళ్ళి అంటాము. అందుకే, చిక్కడపల్లిని, చిక్కడహళ్ళి అంటాము.” అని ఒక ఆశుకవిపటిమతో బొమ్మన్న విడమరిచి చెప్పాడు.

ఆ తరువాత ఎప్పుడూ కూడా అతను రాణిగంజ్‌లో బొమ్మలమ్మే ప్రయత్నం చేయలేదు. తనుచేసిన ఒక తప్పుద్వారా, పిల్లలకి కావలసిన కొన్ని ఒప్పులు అతను చెయ్యాలి